## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:66 | సోమవారం సెప్టెంబర్ 29 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాలు విడుదల



హైదరాబాద్: గ్రూప్-2 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 783 పోస్టులకుగానూ ఎంపికైన 782 మంది జాబితాను వెల్లడించింది. ఒక్క పోస్టు ఫలితాన్ని పెండింగ్‌లో పెట్టింది. 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసిన టీజీపీఎస్సీ.. 2024 డిసెంబరులో రాత పరీక్ష నిర్వహించింది. ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకుల జాబితాను వెల్లడించింది. ఇప్పటికే అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తిచేసింది.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి పునాది

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- జీఎస్టీ కుదింపు, విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గింపు
- ప్రజలకు లబ్ధి చేకూర్చిన సంస్కరణలు
- వ్యవస్థల నిర్వహణ, సంస్కరణల అమలుతోనే ప్రజలకు మేలు
- సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్... యోగాంధ్రను మించిన స్థాయిలో ప్రచారం చేపట్టాలి
- రాష్ట్ర ఆదాయం తగ్గినా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది
- విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టి రూ. 1,000 కోట్లు ఆదా
- తొలిసారి 'ట్రూ డౌన్' వచ్చేలా చేసి, ప్రజలపై భారాన్ని తగ్గించాం
- సూపర్ సిక్స్ పథకాలు, మెగా డీఎస్సీ 'సూపర్ హిట్'
- ఏ ఎన్నికలొచ్చినా కూటమి గెలుపు లక్ష్యంగా పనిచేయాలి



వ్యవస్థలను గాడిలో పెట్టి, సక్రమంగా నిర్వహించినప్పుడు, సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేసినప్పుడు ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలతో ఆదివారం ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని మించిన స్థాయిలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లబ్ధి**

జీఎస్టీ సంస్కరణల ఫలాలను ప్రజలకు వివరించేందుకు అక్టోబర్ 19 వరకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ప్రచారంలో భాగంగా 60 వేల సమావేశాలు నిర్వహించి, 1.60 కోట్ల కుటుంబాలను కలవాలని, జీఎస్టీ 2.0 ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి జరుగుతుందని తెలిపారు. గతంలో 4 శ్లాబులు ఉంటే ఇప్పుడు 5, 18 శాతం శ్లాబులకు కుదించారని, ద్విచక్ర వాహనాలు, ఏసీలు, కార్లు వంటి వాటిపై జీఎస్టీ బాగా తగ్గిందని వివరించారు.

మిగతాది 2లో

## తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలంటే మళ్లీ కేసీఆర్ రావాలి: కేటీఆర్



- కాంగ్రెస్, భాజపా జాయింట్ వెంచర్ నడుపుతున్నాయని భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.

2లో

## ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది.. కాపాడుకోవాలి: ప్రశాంత్ భూషణ్



2లో

## డిప్యూటీ సీఎం పవన్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

- ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి
- ఆటో డ్రైవర్ల సేవలో పథకంపై చర్చ
- జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహణపై భేటీ
- శ్రీశైలంలో ప్రధాని రోడ్ షో



2లో..

## అరకు వ్యాలీ కాఫీకి 'ఛేంజ్ మేకర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు

- ఆర్థిక పరివర్తన విభాగంలో పురస్కారం
- అరకు గిరిజన రైతులకు ప్రపంచ గుర్తింపు
- విజయానికి జీసీసీ, రైతులకు అభినందనలు తెలిపిన చంద్రబాబు



అరకు వ్యాలీ కాఫీకి అరుదైన గౌరవం లభించింది. ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (ఆర్థిక పరివర్తన) విభాగంలో 'ఛేంజ్ మేకర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 2025' దక్కినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్'లో ట్వీట్ చేశారు.

2లో..



## మద్యం వినియోగంలో కర్ణాటక టాప్

భారత్‌లో తయారయ్యే విదేశీ మద్యం వినియోగంలో దక్షిణాది రాష్ట్రాలు ముందున్నాయి. మద్యం అమ్మకాలకు సంబంధించి గత ఆర్థిక సంవత్సరం లో 58శాతం రాబడి ఈ రాష్ట్రాల నుంచే వచ్చింది. దేశవ్యాప్తంగా విస్కీ వినియోగంలో కర్ణాటక తొలి స్థానంలో నిలిచిందని (అమ్మకాల్లో 17శాతం) కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బేవరేజ్ కంపెనీస్ వెల్లడించింది.

2లో

# దసరా రద్దీ..

### కిటకిటలాడుతున్న బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు




హైదరాబాద్: బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో ప్రధాన బస్టాండ్లు అన్నీ రద్దీగా మారాయి. ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. మరోపక్క సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దక్షిణ మధ్య రైల్వే 2వేలకు పైగా ప్రత్యేక రైళ్లను, టీజీఎస్ఆర్టీసీ 7,754 ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది.

2లో

# పదేళ్ల సమయం ఇవ్వండి..

## న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా: సీఎం రేవంత్‌రెడ్డి

**ఈ ప్రాజెక్ట్ తన కోసం లేదా తన కుటుంబం కోసం కాదని, భవిష్యత్తు తరాల కోసమే నిర్మిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. దీనిపై వస్తున్న విమర్శలను ఆయన ఖండించారు.**

గత పాలకుల దృష్టి: చంద్రబాబు హైటెక్ సిటీని, వైఎస్ఆర్ శంషాబాద్ ఎయిర్‌పోర్టును, ఓఆర్ఆర్‌ను భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని కట్టారని, అలాంటి మంచి పనుల నుంచి స్ఫూర్తి తీసుకోవాలన్నారు.

"మనం ఎన్నాళ్లు న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ గురించి చెప్పుకొంటాం? మనం కూడా అలా తయారు కావాలి కదా" అని ప్రశ్నించారు. పదేళ్ల సమయం ఇస్తే, న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతానని హామీ ఇచ్చారు.

పేజి 2లో ▶



# ఈ పట్టణం..

## దసరా వేడుకలకు దూరం!



ధర్మశాల: దసరా పండగను దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నిర్వహిస్తుంటారు. రావణాసురుడిని శ్రీరాముడు సంహరించిన రోజుగానూ దీన్ని చేసుకుంటారు. ఉత్సవాలు, బాణసంచా కాల్చడం, రావణ దహనం, రామ్‌లీలా ప్రదర్శనలతో సందడి నెలకొంటుంది. కానీ, హిమాచల్ ప్రదేశ్‌లో పురాతన శివాలయానికి ప్రసిద్ధి చెందిన బైజ్‌నాథ్ పట్టణం మాత్రం విజయ దశమి వేడుకలకు దూరంగా ఉంటుంది. కారణం.. ఇక్కడ రావణుడిని రాక్షసుడిగా కాకుండా మహాదేవుడి పరమ భక్తుడిగా భావించడమే. శంకరుడిని ప్రసన్నం చేసుకునేందుకు లంకానాథుడు బైజ్‌నాథ్‌లో తపస్సు చేశాడని నమ్ముతుంటారని, అందువల్ల రావణ దహనాన్ని అగౌరవంగా భావిస్తారని ఓ స్థానిక పూజారి తెలిపారు. గతంలో ఇక్కడ దసరా చేసుకునేందుకు కొంతమంది ప్రయత్నించినప్పటికీ.. వారిని దురదృష్టం వెంటాడినట్లు, మరణాలూ సంభవించినట్లు స్థానికులు చెబుతుంటారు. అదేవిధంగా.. ఇక్కడ స్వర్ణకారుల దుకాణాలు కనిపించవు. పార్వతీ దేవీ శాపం కారణంగానే వాటిని ఏర్పాటు చేయరనే ప్రచారమూ ఉంది.

# భారత్ విషయాల్లో జోక్యం చేసుకోం: రష్యా

- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది డిసెంబరులో భారత్‌లో పర్యటించనున్నారు.
- ఈ విషయాన్ని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల అనంతరం తెలిపారు.
- ఇరు దేశాల మధ్య వాణిజ్యం, సైనిక, సాంకేతికత, కృత్రిమ మేధ వంటి కీలక విషయాలపై విస్తృత ద్వైపాక్షిక అజెండా ఉంది.
- భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా ఈ ఏడాది మాస్కోలో పర్యటించే అవకాశం ఉంది. లవ్రోవ్ కూడా భారత్‌లో పర్యటించనున్నారు.



ఈ ఏడాది చివర్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరయ్యారు. అనంతరం భారత విలేకరులతో మాట్లాడారు.

డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారని లవ్రోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృతమైన ద్వైపాక్షిక అజెండా ఉందన్నారు. వాణిజ్యం, సైనిక, సాంకేతికత, కృత్రిమ మేధ వంటి కీలక విషయాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగే సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా ఈ ఏడాదిలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాస్కోలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని తెలిపారు.

వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యూఎస్‌తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లవ్రోవ్ వ్యాఖ్యానించారు.

## మద్యం వినియోగంలో కర్ణాటక టాప్

మొదటి పేజీ తరువాయి

మా నడుములు విరగొద్దు.. ప్రాణాలు పోవద్దు

పుదుచ్చేరితోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు మద్యం అమ్మకాల్లో జోరును కొనసాగించాయి. దేశవ్యాప్తంగా 40.17 కోట్ల విస్కీ కేసుల అమ్మకాలు జరగగా.. దక్షిణాది రాష్ట్రాల్లోనే 58శాతం వినియోగం కనిపించింది. ఈ రాష్ట్రాల్లో 23.18 కోట్ల కేసులు అమ్ముడైనట్లు సీఐఏబీసీ వెల్లడించింది.

కర్ణాటకలో అత్యధికంగా 6.88 కోట్ల కేసులు (17శాతం) అమ్ముడవగా, 6.47 కోట్ల కేసులతో తమిళనాడు (16శాతం) రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణ (3.1 కోట్లు), ఆంధ్రప్రదేశ్ (3.55 కోట్లు), కేరళ (2.29 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 0.28 కోట్ల కేసుల అమ్మకాలతో పుదుచ్చేరి 19వ స్థానంలో నిలిచింది. మహారాష్ట్రలో గతేడాది 2.71 కోట్ల విస్కీ కేసులు అమ్మడయ్యాయి.

ఉత్తరాది రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లో అత్యధికంగా 2.50 కోట్ల కేసులతో జాతీయ స్థాయిలో ఆరో స్థానంలో నిలిచింది. రాజస్థాన్, దిల్లీ, హరియాణా రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

గతేడాదితో పోలిస్తే దక్షిణాదిలో ఒకశాతం వినియోగం పెరగగా.. యూపీలో 6శాతం పెరిగింది. ఝార?ండ్, రాజస్థాన్, పుదుచ్చేరిలలో 10శాతానికి పైగా వృద్ధి కనిపించింది.

ఏటా రాష్ట్రాలు గణనీయంగా పన్నులు పెంచడంతోపాటు మద్యం విధానాల్లో మార్పులు తెస్తుండటం ద్వారా అమ్మకాలపై ప్రభావం పడుతోందని సీఐఏబీసీ డైరెక్టర్ జనరల్ అనంత్ ఎస్ అయ్యర్ పేర్కొన్నారు.

# దసరా రద్దీ..

## కిటకిటలాడుతున్న బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు

మొదటి పేజీ తరువాయి

అయినప్పటికీ... ఏమాత్రం సరిపోవడంలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్‌తో పాటు ప్రధాన బస్టాప్‌లు కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్ నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు వెళ్లే బస్సులు అత్యంత రద్దీగా మారిపోయాయి. జేబీఎస్ బస్టాండ్‌లో బస్సుల కోసం ప్రయాణికులు పరుగులు తీస్తున్నారు. ప్రత్యేక బస్సుల్లో అదనంగా 50 శాతం వరకు అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు యాజమాన్యం స్పష్టం చేసింది.

దసరా, దీపావళి పండుగల సందర్భంగా రైలు ప్రయాణాలు భారీగా పెరిగాయి. వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి నిమిత్తం రాష్ట్రానికి వచ్చిన వాళ్లు...పండుగలను జరుపుకొనేందుకు సొంతూళ్లకు వెళ్తున్నారు. దీంతో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, లింగంపల్లి రైల్వే స్టేషన్లు రద్దీగా మారిపోయాయి. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే 2 వేలకు పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

## అరకు వ్యాలీ కాఫీకి 'ఛేంజ్ మేకర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు

మొదటి పేజీ తరువాయి

ఈ అవార్డు మన రోజును మరింత ప్రకాశవంతం చేసే అద్భుతమైన కాఫీ వార్త అని ఆయన పేర్కొన్నారు. గిరిజన రైతులు అంకితభావం, అవిశ్రాంత ప్రయత్నం ద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొందుతున్నారని, సమాజంలో తమ స్థానాన్ని బలోపేతం చేసుకున్నారని, ప్రపంచ గుర్తింపు సాధించారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ అద్భుతమైన విజయాన్ని సాధ్యం చేసిన గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ (జీసీసీ), ఇందులో భాగమైన ప్రతి ఒక్కరికీ అభినందనలు



# పదేళ్ల సమయం ఇవ్వండి..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తనకు ఇక్కడ భూములున్నందు వల్లే ఫ్యూచర్ సిటీ కడుతున్నారని అంటున్నారని పేర్కొన్నారు. తన కోసం కాదు.. భవిష్యత్తు తరాల కోసమే ఫ్యూచర్ సిటీ అని వివరించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. "చంద్రబాబు, వైఎస్ఆర్ ముందు తరాల కోసం ఆలోచించారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ వచ్చాయి. గత పాలకుల నుంచి మంచి ఉంటే నేర్చుకోవాలి. చాలా మంది విదేశాలకు వెళ్లి వచ్చి అద్భుతంగా ఉన్నాయని చెబుతున్నారు. ఎన్నాళ్లు న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ గురించి చెప్పుకొంటాం.. మనం కూడా అలా తయారు కావాలి కదా. నాకు పదేళ్ల సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా"

"70 ఏళ్ల తర్వాత కూడా మన గురించి ప్రపంచం మాట్లాడుకునే పనులు చేయొద్దా? భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ? అన్ని అవకాశాలు ఉన్నాయి. ఇక్కడి నుంచి చెన్నైకి బుల్లెట్ ట్రైన్(వయా అమరావతి)కి కేంద్రం ఒప్పుకొంది. ఇక్కడ 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు తీరాలన్నది నా స్వప్నం. హైదరాబాద్‌లో ప్రస్తుతం 80 ఫార్చ్యూన్ కంపెనీలే ఉన్నాయి. ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటాం. ఈ విషయాలకు కోర్టులకు వెళ్లి ఇబ్బంది పడవద్దు. అభివృద్ధి పనుల వల్ల నష్టపోయేవారిని అన్నివిధాలా ఆదుకుంటాం. దక్షిణ భారతంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. అందుకే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నానికి 12 లేన్ల రోడ్డు వేయబోతున్నాం. ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ, స్కిల్ వర్సిటీలను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. డిసెంబర్ నుంచి ముఖ్యమైన కార్యక్రమాలు ఎఫ్‌సీడీఏ నుంచే చేపడతాం. సింగరేణికి పదెకరాల భూమి ఫ్యూచర్ సిటీలో కేటాయిస్తాం. ఏడాది తిరిగే లోగా సింగరేణి కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలి" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# తెలంగాణ ప్రయోజనాలు

## కాపాడాలంటే మళ్లీ కేసీఆర్ రావాలి: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

కల్వకుర్తి: కాంగ్రెస్, భాజపా జాయింట్ వెంచర్ నడుపుతున్నాయని భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. మంత్రి పొంగులేటి నివాసంలో ఈడీ సోదాలు జరిగి ఏడాదైనా చర్యలు లేవన్నారు. కాంగ్రెస్, భాజపా ఒకటేనని, రాష్ట్ర ప్రయోజనాలను ఆ రెండు పార్టీలూ కాపడలేవని ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి మండలం కడ్తాల్‌లో కేటీఆర్ పర్యటించారు. కడ్తాల్‌లో దీక్ష చేస్తున్న రైతులకు మద్దతు తెలిపారు. మాట ఇచ్చి.. తప్పిన కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడినంత హీనంగా ఏ సీఎం మాట్లాడలేదని అన్నారు.

"రాష్ట్రం దివాళా తీసిందని సీఎం అంటే ఎవరు నమ్ముతారు? పాలమూరు, రంగారెడ్డిలో మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయలేదు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 చొప్పున రూ.55 వేలు బకాయిలు ఇవ్వాలి. ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నేతలను బకాయిలపై నిలదీయాలి. ఓట్ల కోసం డబ్బులు ఇస్తే తీసుకొని.. మిగతా బకాయిల గురించి అడగాలి. ఆల్మట్టి ప్రాజెక్టును ఆపే దమ్ము రేవంత్‌రెడ్డికి ఉందా? లేదంటే గులాబీ దండు కదలాలా? ఆల్మట్టి ఎత్తు పెంపుపై రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలంటే మళ్లీ కేసీఆర్ రావాలి" అని కేటీఆర్ అన్నారు.

# ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది..

## కాపాడుకోవాలి: ప్రశాంత్ భూషణ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఎన్నికల సంఘం, దర్యాప్తు సంస్థలు స్వతంత్రతను కలిగి ఉంటేనే ప్రజాస్వామ్యం ప్రాణంతో ఉంటుందని సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ అన్నారు. ప్రస్తుతం దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన 'ప్రజాస్వామ్యాన్ని రక్షించండి' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలతో సంబంధం లేకుండా స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేసి ఎన్నికల కమిషన్, ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలు పని చేయాలని ఆయన సూచించారు. స్వతంత్ర కమిషన్ ఉంటే ఓట్ల చోరీ జరగదని.. ప్రభుత్వాలు ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలను భయపెట్టి పనులు చేయించుకునే పరిస్థితులు ఉండవని అభిప్రాయపడ్డారు. ప్రజల ఓట్లతో కాకుండా... ఈవీఎంలు విజయాన్ని డిసైడ్ చేస్తున్నాయని, ఈసీ పారదర్శకంగా పనిచేయటం లేదని విమర్శించారు. మత రాజకీయాలు చేస్తూ.. దేశంలో దొంగలు రాజ్యమేలుతున్నారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. పేదవారి కోసం పోరాడిన వారు జైళ్లలో ఉంటున్నారని.. చంపిన వారు రాజ్యాన్ని ఏలుతున్నారని విమర్శించారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి పునాది

మొదటి పేజీ తరువాయి

గతంలో ఎన్నడూ లేని విధంగా ట్రూ డౌన్ వచ్చేలా చేశామని, ఇలా ఆదా చేసిన డబ్బుతో ప్రజలపై రూ. 1,000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని చెప్పారు.

**సూపర్ సిక్స్, డీఎస్సీ 'మెగా హిట్'**

సూపర్ సిక్స్ పథకాలు హిట్ అయ్యాయని, ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ మెగా హిట్ అయ్యిందని, 15 నెలల కాలంలో 4.71 లక్షల మందికి ఉద్యోగాలిచ్చామని చెప్పారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం-2.0 వంటి పథకాలు సక్సెస్ చేశామని, అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపులు నింపుతున్నామని తెలిపారు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పంకు నీళ్లు ఇచ్చామని, పోలవరం పూర్తి చేస్తున్నామని, ఇతర సాగునీటి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని చెప్పారు. అక్టోబర్ 4వ తేదీన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ప్రతి లబ్దిదారునికి రూ. 15 వేలు ఇస్తున్నామని తెలిపారు.

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం**

ప్రభుత్వంపై ఫేక్ ప్రచారం చేయడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పనిగా పెట్టుకుందని, తప్పుడు పోస్టులు పెడుతూ తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి పంపుతున్నారని ముఖ్యమంత్రి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా, మండలిలో మాత్రం రకరకాల డ్రామాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసే దుష్ప్రచారాలను, డ్రామాలను కూడా ప్రజలకు వివరించాలని నేతలకు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి సూచించారు. ఏ ఎన్నిక వచ్చినా, ఏ స్థాయి ఎన్నిక వచ్చినా కూటమి పార్టీలదే గెలుపు అన్నట్టుగా ఉండాలని, నిత్యం ప్రజల్లో ఉండి ప్రభుత్వం చేసే సంక్షేమాన్ని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. జీఎస్టీ సంస్కరణల కారణంగా ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువుల ధరలు భారీగా తగ్గి, తద్వారా మన రాష్ట్ర ప్రజలకు రూ. 8 వేల కోట్లు ఆదా అవుతాయని, రాష్ట్రానికి వచ్చే ఆదాయం తగ్గినా సంస్కరణల వల్ల ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడి కొనుగోలు శక్తి పెరుగుతుందని సీఎం అన్నారు.

**విద్యుత్ కొనుగోళ్లల్లో రూ. 1,000 కోట్లు ఆదా**

సంస్కరణలు, వ్యవస్థల సమర్థ నిర్వహణ వల్ల లాభాలు ఏ స్థాయిలో ఉంటాయో చెప్పడానికి ప్రత్యక్ష ఉదాహరణలు జీఎస్టీ పన్నుల కుదింపు, తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్ల అంశాలేనని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టి, తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టడం వల్ల రూ. 1,000 కోట్లు ఆదా చేయగలిగామని తెలిపారు. గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను నాశనం చేసి, ఎక్కువ ధరకు కొనుగోళ్లు చేపట్టి ప్రజలపై భారం వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక స్వాపింగ్ విధానాన్ని అవలంభించి, ప్రణాళికాబద్ధంగా కొనుగోళ్లు చేపట్టామని, దీంతో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు ఆదా చేయగలిగామని వివరించారు.

# డిప్యూటీ సీఎం పవన్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి



తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. హైదరాబాద్‌లోని పవన్ కళ్యాణ్ నివాసానికి సీఎం చంద్రబాబు ఆదివారం వెళ్లారు. ఆరోగ్య పరిస్థితిని గురించి పవన్ కళ్యాణ్‌ను అడిగి తెలుసుకున్నారు. జ్వరం నుంచి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 4వ తేదీన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించనున్న నేపథ్యంలో ఆ అంశంపై ఉపముఖ్యమంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆటో డ్రైవర్ల కోసం చేపట్టే ఈ పథకం కూడా మన్ననలు పొందుతుందనే విశ్వాసం ఉన్నట్లు పవన్ తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలలో భాగంగా రాష్ట్రంలో చేపట్టనున్న జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహణపైనా ఇరువురు నేతలు చర్చించారు.

వచ్చే నెల 16వ తేదీన ప్రధాని మోదీ శ్రీశైలం రానున్న సందర్భంగా రోడ్ షో నిర్వహణ విజయవంతం చేసే అంశంపై కూడా ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు. వీటితో పాటు డీఎస్సీ అంశం కూడా ఇద్దరు నేతల మధ్య చర్చకు వచ్చింది. మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించి ఒకేసారి 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడాన్ని పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించి యువతలో మనోధైర్యాన్ని, స్ఫూర్తిని నింపారని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో అన్నారు.

# మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన గార్లపాటి మనిషా కు స్టెతస్కోప్ వితరణ.

● ఇది పాతర్లపాడు గ్రామానికి నిజంగా గర్వకారణం మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్..

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 28:-

చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి సైదులు -ఏసు కర్ణ దంపతుల కూతురు గార్లపాటి మనీషా పాతర్లపాడు గ్రామానికి వన్నె తెచ్చారు. నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి స్టేట్ లెవెల్ లో 3915 ర్యాంకు సాధించి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్స్ సాధించిన విద్యార్థినికి, బోనకల్



మండలంలోని చెప్పకట్లపాలెం కు చెందిన మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి స్టెతస్కోప్ వితరణ ఇవ్వడం జరిగింది. ఇది గ్రామానికి నిజంగా గర్వకారణం మీ కృషి పట్టుదల ఫలించిందని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ హర్షం వ్యక్తం చేశారు. వీళ్ళ నాన్న తనకున్న రెండు గేదెలు మేపుకొని పాలు అమ్ముకుంటాడు, తల్లి రోజు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కడు పేదరికం అనుభవిస్తున్న ఈ విద్య కుసుమం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనే నిరూపించింది. భవిష్యత్తులో ఒక మంచి వైద్యురాలుగా ప్రజలకు సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. నీ ప్రయాణం విజయాలతో నిండిపోవాలని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు శ్యామ్, మధిర నియోజకవర్గం బిఎస్పి పార్టీ నాయకులు దారెల్లి రమేష్, దారెల్లి సురేష్, మాతంగి వెంకయ్య, మాతంగి రాము, మాగి యశ్వంత్, గట్టిగుండె విక్కీ, గ్రామస్తులు మరియు వాళ్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 నల్గొండ జిల్లా.దేవరకొండ

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈరోజు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు విద్యార్థులు కలిసి దేవరకొండ ఖిల్లాను సందర్శించారు. అనంతరం అధ్యక్షుడు .ఎన్ వి టి.మాట్లాడుతూ పర్యాటక స్థలాలను కాపాడుకోవాలని వాటి గురించి విద్యార్థులకు తెలియజేయాలని, యువత తెలుసుకోవాలని అన్నారు. దేవరకొండ ఖిల్లాకు ఎంతో ప్రాధాన్యత చరిత్ర ఉన్నదని.ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న జరుపుకుంటారు. 1980 నుండి యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ ( యు ఎన్



డబ్ల్యు టి ఓ ) ఈ రోజున వేడుకలు నిర్వహిస్తోంది. 1970లో ఉంతో.యూ ఎన్ డబ్ల్యు టి ఓ.శాసనాలు ఆమోదించబడిన రోజున ఈ తేదీని ఎంపిక చేశారు, ఇది ప్రపంచ పర్యాటక రంగంలో ఒక మైలురాయిగా భావిస్తారు. ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం అంతర్జాతీయ సమాజంలో పర్యాటక పాత్రపై అవగాహన పెంచడం అని అన్నారు.అలాగే దేవరకొండ నియోజకవర్గంలో పర్యాటక స్థలాలు దేవరకొండ ఖిల్లా, డిండి, దేవర్ చర్ల గుడి, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, వైజాగ్ కాలనీ, బుర్ర గృహాలు,ఇంక ఎన్నో పర్యాటక స్థలాలు గల కొండ దేవరకొండ, వీటిని అభివృద్ధిలో కి తీసుకురావా లని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాల్లా శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, పి జె.శాంసన్, కరాటే మాస్టర్స్ చైతన్య, గోపి, పృథ్వి, పవన్ , చంద్రశేఖర్ ,లక్ష్మణ్ ,అతి రామ్ ,యాదయ్య, రాజు, శ్రీను, మురళి, మణి క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన అట్టడుగు వర్గాల దిక్సూచి డా.బాబాసాహెబ్ అంబేద్కర్

● గద్దల రవి కుమార్ (అధ్యక్షుడు,దళిత సంక్షేమ సంఘం,తెలంగాణ)

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.28) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 233వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ రోజు ముఖ్యఅతిథిగా గద్దల రవి కుమార్ (అధ్యక్షుడు దళిత సంక్షేమ సంఘం,తెలంగాణ) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.రవి కుమార్ మాట్లాడుతూ ఆదివారం రోజున భారతదేశంలో ఉన్న ప్రతి ఒక గ్రామంలో కానీ,మండలంలో కానీ,జిల్లాలో కానీ,రాష్ట్రంలో కానీ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే తెలియనివాలు ఉండరు అది ఆయన పోరాట కృషి ఫలితం అని తెలియజేసారు.చదువుకుంటేనే జ్ఞానం వస్తది,జ్ఞానం వస్తే మన హక్కుల మనం తెలుసుకొని వాటి కోసం పోరాడుతామని





చెప్పారు,ప్రపంచంలో అత్యంత విగ్రహాలు బాబాసెహెబ్ అంబెద్కర్ విగ్రహాలు అని చెప్పారు.అలాగే చదువుకోవాలని కోరిక ఉన్న ప్రతిఒక్కరికి మనం కూడా తోడుపడి చదువు చేపించి జ్ఞానవంతులుగా తాయారు చేసి జ్ఞానవంతమైన సమాజం కోసం పాటుపడాలని చెప్పారు.ఈరోజు భారత దేశంలో మనుషులు అందరికి సమాన హక్కులు కల్పించి,మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడ్తునారు, అందరికి ఓటు హక్కుని కల్పించి,భరతదేశం ప్రపంచంతో పోటీ పడే స్థాయికి తీసుకున్న ఘనత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలియజేసారు.ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికి ధన్యవాదాలు చెప్పారు.నిన్న భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా ఆదివారం రోజున వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించరు.భగత్ సింగ్ చరిత్ర తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మేకల దాస్ (అధ్యక్షులు,అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్), గ్యారా వెంకటేష్,కె నర్సింగ్ రావు, కె.సత్యం, ఇరిటం శ్రీనివాస్ (ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం),మీసాల రాజేష్ కుమార్ (అధ్యక్షులు,ఎస్సి సెల్, బిఆర్ఎస్, పోచారం మున్సిపాలిటీ),చల్లాపురం నారాయణ ,కడప రవి, బి.గణేష్ గౌడ్, ఇ.జగదీష్, టి.శ్రీరామ్, సి. ఆనంద్, సి నిఖిల్, ఇ విష్ణు,డి భరత్ కుమార్ జె.అఖిల్,డి ముఖేష్,లలిత్ తదితరులు పాల్గొన్నారు.

# 6 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

జగిత్యాల సెప్టెంబర్ 28 జన సముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టం పెట్ గ్రామంలో కిష్టంపేట నుండి చల్గల్ వరకు 1కోటి 56 లక్షలతో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో అల్లీపూర్ నుండి ఎల్లమ్మ గుడి మీదుగా శ్రీరాంనగర్ వరకు 1కోటి 56లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామంలో చేర్లకొండాపూర్ నుండి మైతాపూర్ వరకు 1 కోటి 86 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాయికల్ మండలం ఇటిక్యాలలో - R&B రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు 64 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల రాయికల్ మండలం చింతలురూ గ్రామం R&B రోడ్డు నుండి బషీర్పల్లి వరకు





68 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ చింతలూరు గ్రామానికి చెందిన ముంజం భాగ్య లక్ష్మీ కి, దరావత్ సునీత ప్రభాకర్ కి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీ నీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చిరంజీవి,ఎంపీఓ సుష్మ,డి ఈ మిలింద్,ఏ ఈ ప్రసాద్,పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి , ధీటి రాజీ రెడ్డి,రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, గన్నే రాజీరెడ్డి, అచ్యుత రావు, కోల శ్రీనివాస్, పడిగేల రవీందర్ రెడ్డి, కాటిపెల్లి గంగారెడ్డి, భేతి మోహన్, ముఖీద్ తిరుపతి గౌడ్,శ్రీనివాస్ ,గౌడ్, శ్రీనివాస్ ,వేణు, అనుపురం శ్రీనివాస్, సత్తయ్య, రత్నాకర్రావు, సతీష్, రాజమౌళి, శ్రీరామ్, ఆదిరెడ్డి, గడ్డంగంగారెడ్డి, రవి గౌడ్, అల్లకొండ సుదర్శన్, సాయి రెడ్డి,దేవుని రవి,గంగారెడ్డి,బాపు రావు నాయక్, రాజు,రాజేశం, రవి,భూమన్న,ప్రభాకర్ నాయక్, రమేష్ నాయక్, శేఖర్ గౌడ్, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ యువ తైక్వాండో స్టార్ రాష్ట్ర స్థాయికి ఎంపిక

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 నల్గొండ జిల్లా



నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం ఆల్ఫా స్కూల్ విద్యార్థి ఎండి సమీర్ ఖాన్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక, నల్గొండ పట్టణంలో ఎస్‌డిఎఫ్ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్-14 %ఢ% అండర్-17 ఉమ్మడి నల్లగొండ జిల్లా తైక్వాండో 2025-26 ఛాంపియన్స్ టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ, టోర్నమెంట్లో 150 మంది ప్లేయర్స్ పాల్గొని 48 క్రీడాకారులు బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక, ఆల్ఫా స్కూల్ విద్యార్థి ఎండి సమీర్ ఖాన్ బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం, విజయానికి పలువురు పుర ప్రముఖులు, ఆల్ఫా స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సోహెల్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు సలీం అభినందనలు తెలిపారు, సమీర్ తైక్వాండో కోచ్ యూనుస్ కమల్ కు ధన్యవాదాలు తెలిపారు.

# జల్సా సీరతున్ నబీ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా శాసనసభ్యులు బాలు నాయక్ కు ఈద్గా కమిటీ ఆహ్వానం

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 8 నల్గొండ జిల్లా. దేవరకొండ



దేవరకొండ ఈద్గా కమిటీ మదర్స మిస్బ ఉల్ ఉలుమ్ మరియు ఇస్లాహే ముఅష్ రా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 5 న దేవరకొండ పట్టణం లోని స్థానిక ఆఖ్సా మస్జీద్ లో జరిగే జల్సా సీరతున్ నబీ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా శాసనసభ్యులు బాలు నాయక్ ను ఈద్గా కమిటీ ఆహ్వానించింది. స్థానిక క్యాంపు కార్యాలయంలో పలువురు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలునాయక్ ను కలిసి జల్సాలో పాల్గొనవలసిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ యొక్క జల్సాలో సామూహిక వివాహాలు జరుపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహ్మద్ సాలార్ ఖదీర్, యండి ఖాజామైనుద్దీన్, యండి షబ్బీర్, యండి అతిఖ్, యండి ఇస్మాయిల్, యండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు

# భారత్ అభియాన్ కార్యక్రమం వైద్యాధికారిని డాక్టర్ సరియ

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 ఎల్లారెడ్డిపేట్




రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఎల్లారెడ్డిపేట్ మండల వైద్యాధికారిణ డాక్టర్ సారీయ అంజుం ఆధ్వర్యంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ గంభీరావుపేట 60 మంది టీబీ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేశారు టిబి ఎంబీఏ కార్యక్రమంలో భాగంగా టిబిగ్రస్తుల దత్తత తీసుకొనట కొరకు సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారని డా రజిత పిలుపు మేరకు అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట డాక్టర్ సత్యనారాయణ గారు 60 మంది క్షయ వ్యాధి గ్రస్తులను న్యూట్రీషన్ ఫుడ్ కొరకు 6 నెలలు పాటు దత్తత తీసుకున్నారు. ఇందులో ప్రతి నెల 600/- విలువ గల బియ్యం పప్పు నూనె పల్లి గ్రుడ్లు ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు డాక్టర్ సరియ అంజుం తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ టిబి సూపర్వైజర్ మహిపాల్ నాగరాజు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు

# గౌడ సంఘం అధ్యక్షులుగా గుండ గంగాధర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

జగిత్యాల సెప్టెంబర్ 28 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులుగా గుండ గంగాధర్ గౌడ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.కాగా గౌరవ అధ్యక్షులుగా గుండ సాయిలు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ మునిగాల శేఖర్ గౌడ్,కోశాధికారి గుండ తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండ రామచంద్రం గౌడ్ కార్యదర్శి గడ్డం గంగాధర్ గౌడ్, పల్లె నారాయణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన గుండ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... నా పైన నమ్మకంతో గత 7సంవత్సరాల నుండి గౌడ సంఘం అధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పగిస్తున్న తోటి గౌడ సంఘం పెద్దలకు, సంఘ సభ్యులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధి, హక్కులకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ గారు.. నక్సలైట్ ను అవుతా

● ప్రజా కోర్టుల ద్వారా పేదలకు న్యాయం చేస్తా అనుమతించండి ఓ బాధితుడి ఆవేదన



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ గారు నక్సలైట్ నవ్వుతా ప్రజా కోర్టులు పెట్టి పేద ప్రజల సమస్యలు పరిష్కరిస్తా దయచేసి అనుమతి ఇవ్వండి అంటూ ఓ బాధితుడు తన కుటుంబంతో కలిసి సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎస్పీ మహేష్ బిగితే కు వినతి పత్రం అందించారు చీర్లవంచ ఆర్ఆర్ కాలనీకి చెందిన చల్ల బాలరాజు (42) సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ను కలిసి తన సమస్యల పరిష్కారం కోసం 2007 నుండి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూన్నా హైదరాబాద్ లో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తులు ఇచ్చిన తనకు న్యాయం చేయడం లేదని అధికారులను కొట్టడం తిట్టడం చట్ట విరుద్ధం కాబట్టి తనకు నక్సల్స్ లోకి వెళ్లే అవకాశం కల్పించాలని తను లక్సల్స్ గా మారి ప్రజా కోర్టులు నిర్వహించి సామాన్యుల నిర్లక్ష్య రాశులకు తిరిగిన న్యాయం చేయని కలెక్టర్ పై కూడా కేసు నమోదు చేయాలని ఆయన ఎస్పీని కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి అభ్యర్థించారు

# శ్రీ మహా చండీ దేవి గా కుంకుళ్ళమ్మ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ ఆలయంలో శరన్నవరాత్రులు ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. నిత్యం పూజలు అందుకుంటూ రోజుకో అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారు ఏడవ రోజు శ్రీ మహా చండి దేవి అలంకరణలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీ మహా చండీ దేవి చండీ దేవి కాళీదేవి ని పోలి ఉంటుంది. ఒక్కోసారి ఆమె దయగల రూపంలో మరియు తరచుగా ఉగ్ర రూపంలో దర్శనమిస్తుంది. చండీ దేవిని



దయగల రూపంలో ఉన్నప్పుడు ఉమా , గౌరీ , పార్వతి , లేదా హైమవతి , శతాక్షి , శాకంభరీ దేవి , అన్నపూర్ణ , జగన్మాత మరియు భవాని అని పిలుస్తారు. అలాగే భయంకరమైన రూపంలో ఉన్నప్పుడు ఆమె దుర్గ , కాళి మరియు శ్యామ , చండీ లేదా చండిక , భైరవి , చిన్నమాస్త మొదలైన పేర్లతో పిలువబడుతుంది. చండీదేవి యొక్క పూజ అశ్వినీ మరియు చైత్ర మాసాల శుక్ల ప్రతిపద నుండి నవరాత్రులలో ఒక ప్రత్యేక వేడుకతో భక్తులు జరుపుకుంటారు. నవరాత్రుల మహోత్సవాలల్లో తల్లి చండీ దేవికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ప్రపంచంలోని పురణా దేవాలయాలలో చండీ దేవి ఒకటి. దుర్గా దేవి యొక్క తొమ్మిది రూపాల్లో ఒకటైన చండికా దేవి . ఆలయ ప్రధాన అర్చకులు పుసులూరు భైరవ స్వామి తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు, భవానీలు అమ్మవారిని దర్శించుకున్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు బహుమతుల అందజేసిన యువ కాంగ్రెస్ నాయకులు మేర్ల వెంకన్న

**జనసముద్రంన్యూస్ అశ్వరావుపేట.**

మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ వారి వీధిలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో వైభవ వేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి పూల పండ్లు తీర్థ ప్రసాదాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి మండపం ప్రాంగణంలో మహిళలు పలు రకాల పూలతో ఆకర్షణీయంగా తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి ప్రదర్శనంగా ఉంచారు. వాటిని ఒకే చోట ఉంచి వాటి చుట్టూ ఆడి పాడారు. అనంతరం మోర్ల వెంకన్న చేతుల మీదుగా ఆడపడుచులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాని. కొండ.జీవన్. మన్యం రవి. ప్రవీణ్ మోర్ల నాగు. తదితరులు పాల్గొన్నారు.



# శాకాహారం అనేది ఆరోగ్యానికి, ఆధ్యాత్మికతకు, ప్రకృతికి మిత్రం

**చేవెళ్ళ నియోజకవర్గం: జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28**

చేవెళ్ళ మున్సిపాలిటీ కేంద్రంలో బ్రహ్మర్షి పితామహ పత్రిజి ఆశీస్సులతో పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అహింసా మెగా శాకాహారం ర్యాలీలో పాల్గొన్న చేవెళ్ళ శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు. ఈ సందర్భంగా శాకాహారం ప్రాముఖ్యతను తెలియజేస్తూ శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు మాట్లాడుతూ శాకాహారం అనేది ఆరోగ్యానికి, ఆధ్యాత్మికతకు, ప్రకృతికి మిత్రం. శాకాహారం పాటించడం ద్వారా శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత, సమాజానికి సమానత్వం కలుగుతుంది. పచ్చి ఆహారం ప్రకృతిని కాపాడుతుంది, భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణాన్ని అందిస్తుంది. మనందరం శాకాహారం అలవాటు చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిద్దాం. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆ సంస్థ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా వదిలే ప్రసక్తేలెదుంటున్న బలభద్రపురం వైస్సార్సీపీ నాయకులు

**జనసముద్రం న్యూస్: బిక్కవోలు సెప్టెంబర్: 28**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో వైస్సార్సీపీ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో వైస్సార్సీపీ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటం అని వారికి మేము ముందు ఉండి బోరోశ కలిపిస్తాము అని ఎన్నికలు అన్నాక గెలుపుఓటములు సహజం అని ఓడిపోయిన గ్రామంలో తమ పార్టీ ఉనికిని కోల్పోలేదు అని తమ పార్టీ అధికారంలో ఉండగా మా నాయకులు మాజీ సీఎం. వైస్ జగన్మోహన్ రెడ్డి



మాజీ స్థానిక సభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి

ప్రజలుకు చేసిన మంచి ప్రజల హృదయాలులో చిరస్థాయిగా నిలిచిఉంటుంది అని. కొంతమంది తమ వ్యక్తిగత కారణాలు వల్ల పార్టీకి దూరంగా ఉండడమో లేక సైలెంట్ గా ఉండడం జరిగి ఉండవచ్చు కానీ కష్టపడే నాయకులు పార్టీని ప్రేమించే కార్యకర్తలు చాలా మంది పార్టీలోనే ఉన్నారు.అన్ని కార్యక్రమాలు లోను పాల్గొంటున్నారు. మా గ్రామ వైస్సార్సీపీ నాయకులుకు కానీ కార్యకర్తలు కానీ చీకటి రాజకీయాలు చేసే అవసరం లేదు రాదు. అలాగే జరగబోయే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు ఏదయినా కావచ్చు కానీ పోటీలో మాత్రం వైస్సార్సీపీ ఉంటుంది. అని ఆయన తెలియజేసారు..

# ఓంపీడీవో గా భానోత్ ప్రవీణ్ ఎంపిక

● **అభినందించిన కాంగ్రెస్ నాయకులు**

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 28:(కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామం కు చెందిన బానోత్ ప్రవీణ్ నాయక్ ఎంపీడీవోగా ఉద్యోగం సాధించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ -1 ఫలితాల్లో ఆయన ఈ ఉద్యోగానికి ఎంపికయ్యారు. మండలంలోని బస్వాపూర్ గ్రామ నివాసి బానోత్ ప్రవీణ్ నాయక్ ఎంపీడీవోగా ఎంపికైనందున బస్వాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అత్యంత పేద కుటుంబానికి చెందిన ప్రవీణ్ నాయక్ చిన్నప్పటినుండి కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగము సాధించడం పట్ల పలువురు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వివిధ పార్టీ నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు సైతం మానవతా సేవ సంస్థ విస్తరణ కు కృషి

● **పాలెం గొల్లపల్లి నందు మానవతా సేవా సంస్థ నెలవారి సమావేశం**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28**

లక్కిరెడ్డిపల్లి మండలం పాలెం గ్రామం గొల్లపల్లి నందు ఈ నెల వారి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమం నిర్వహించారు మానవతా సేవలు మారుమూల గ్రామాలకు సైతం విస్తృతంగా విస్తరించాలని ఉద్దేశంతో ఆగస్టు నెల నెలవారీ సమావేశంలో నూతన యూనిట్ నిర్ణయించుకున్న ప్రకారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని ప్రతి నెల నెలవారి సమావేశం ఒక పంచాయతీలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినారు. దానికి అనుగుణంగా ఈ నెల వారి సమావేశం పాలెం గొల్లపల్లి నందు జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్





బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కుటుంబం దుఃఖ సమయంలో ఉన్నటువంటి కుటుంబం లో ఒక కన్నీటి బొట్టునైనా ఆపగలిగే శక్తి మానవత ధర్మానికి ఉందని తెలియజేశారు. అలాగే బాడీ ఫ్రీజర్లు, శాంతి రథము, నైతిక విలువలు, పేద విద్యార్థులకు చేయూత, ఆర్థికంగా ఇబ్బంది పడే కుటుంబాలకు చేయూత గురించి విపులంగా తెలియజేశారు. గ్రామస్తులు కూడా మానవతా సేవలు బాగా ఉపయోగపడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. పాలెం గ్రామంలో ఏ ఊరి నందు అయినా ఎవరైనా చనిపోయిన వారికి మానవతా సంస్థ ద్వారా బాడీ ఫ్రీజర్ వస్తుందని, గ్రామస్తులు తెలియజేశారు గ్రామస్తులు కూడా మానవతా పై ఆకర్షితులై 20 మంది సభ్యత్వం కూడా తీసుకుని భాగస్వాములైనారు. మానవత తరఫున పాలెం గొల్లపల్లె గ్రామస్థులకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం , కన్వీనర్ శివయ్య, కోశాధికారి రవిశంకర్, డైరెక్టర్ శ్రీరాములు, కె.వి రమణ, ఈసీ అవేర్నెస్ బోనాల ధనుంజయ, గ్రామస్తులు మల్లేష్, నాగరాజు, వెంకటాద్రి, చంద్ర, నాగమణి, చిన్న రెడ్డయ్య, సర్పంచ్ రమణయ్య, రామచంద్ర, రమణయ్య, గంగయ్య, కోనయ్య, రామాంజనేయులు, కొండు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి మేకల మంగరాజు**

ఏలూరు జిల్లా జిలుగుమిల్లి మండలం జడ్పీ హెచ్ హైస్కూల్లో2008 /2009 పదోవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చదువు చెప్పినటువంటి గురువులను గౌరవించి వారితో గతంలో జరిగిన





అనుబంధాలను పంచుకుంటూ తెలిసే తెలియని వయసులో స్నేహబంధాలని మరింత బలంగా పెంచుకుంటూ ఆటపాటలు నృత్యాలు క్విజ్ లాంటి పోటీలతో అంతా సరదాగా సాగించడమే కాకుండా రెండో రాష్ట్రపతి అయినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహ ఆవిష్కరణ స్కూల్ లో ఘనంగా ఓపెనింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 2008 /200 9 బ్యాచ్ లో ఉన్నటువంటి సీనియర్ టీచర్స్ అలాగే ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

# దొంగతనాల నివారణలో రాయచోటి పోలీసుల క్రియాశీలక ముందస్తు చర్యలు:

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28**

అన్నమయ్య జిల్లా ఎస్పీ సూచనల మేరకు రాయచోటి పట్టణంలో దొంగతనాలు నివారణలో భాగంగా రాత్రిపూట అనవసరంగా రోడ్లపై తిరిగే అనుమానితులను మరియు లాడ్జిలలో అనుమానిత వ్యక్తులను సాంకేతికతను ఉపయోగించి ఎం ఎస్ సి డి పరికరం ద్వారా వారి యొక్క వేలిముద్రలను తీసుకొని తనిఖీ చేయడం జరిగినది.లి పదేపదే అనవసరంగా రాత్రిపూట పట్టణంలో సంచరించే వ్యక్తులను అనుమానితులుగా విచారించే అవకాశం ఉన్నందున అటువంటి వ్యక్తులు రాత్రిపూట 10 గంటల తర్వాత అనవసరంగా తిరగవద్దని సూచన. అదేవిధంగా ఇంటి యజమానులు నిద్రించు సమయంలో ఇంటి గేట్లు మరియు తలుపులు తాళం వేయకుండా వదిలిపెట్టడం వంటి నిర్లక్ష్యం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు ఇంటి పరిసరాలను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలు చేసుకోవాలని ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు మీరు గమనిస్తే వెంటనే డయల్ 100 కి కాల్ చేయడం ద్వారా




పోలీసులకు సమాచారం ఇవ్వగలరని కోరుచున్నాము. మోటార్ సైకిల్ ను పార్కింగ్ చేసినప్పుడు తప్పనిసరిగా ముందు చక్రానికి లాక్ వేసుకునే విధంగా ఏర్పాటు చేసుకోగలరని కోరుచున్నాము

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ హెూం మంత్రి .

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం మండలం చిట్యాల గ్రామంలో గరికపాటి లక్ష్మీ ప్రసన్న ఇటీవలే స్వర్గస్తులయ్యారు. అది తెలిసిన రాష్ట్ర మాజీ హెూంమంత్రి మరియు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ తానేటి వనిత ఆదివారం నాడు వాళ్ల స్వగ్రామం నందు లక్ష్మీ ప్రసన్న తండ్రి కలిసి పరామర్శించి లక్ష్మీప్రసన్న చిత్రపటం వద్ద నివాళులర్పించారు .ఈ కార్యక్రమం లో గోపాలపురం మండల నాయకులు ,చిట్యాల నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# కొత్తపల్లి జలపాతంలో ఐటీడీఏ పీఓ కుటుంబ సమేతంగా సందడి

**జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 28**

అల్లూరి జిల్లా పాడేరు జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతాన్ని పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమల శ్రీ పూజ తన కుటుంబంతో ఆదివారం సందర్శించారు, కుటుంబ సభ్యులతో జలపాతంలో దిగి ఆనందంగా గడిపారు, ప్రకృతి అందాల నడుమ జలకలాటను ఆస్వాదించారు, కమిటీ సభ్యులతో మాట్లాడి అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, జలపాతాల వద్ద ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని అన్నారు, కురుస్తున్న వర్షాలకు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు, జలపాతం వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు .

- **6న స్వామివారి తిరుకళ్యాణం.**
  **7న రథోత్సవం.**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు. అక్టోబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి తెలిపారు.రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా ప్రఖ్యాతిగాంచిన చిన్న వెంకన్న ఆలయం నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి తరిస్తున్నారు.భక్తులు తగినట్లుగా ఆలయ దిన దినాభివృద్ధి చెందుతుంది. వైఖానస ఆగమం అనుసరించి దీక్షతో స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా రెండుసార్లు ఇక్కడ జరగటం సాంప్రదాయంగా వస్తుంది. ఈ క్రమంలోనే అక్టోబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్వామి వారి ఆశ్వీజ మాస కళ్యాణ మహోత్సవములు జరుగనున్నాయి. ద్వారకా తిరుమల క్షేత్ర మహాత్మ్యము ద్వారకార్యాంత్రి పద్మాయ శుభద్వారాయితాంఘ్రుయేః! శ్రీ శాయ జగదీశాయ వేంకటేశాయ మంగళంఎం శేషాకృతిగల పర్వతమందలి, పుట్టలో పాదములు గలవాడు శ్రీ ద్వారక మహర్షిచే పూజింపబడిన పాదపద్మములు కలవాడు. శ్రీదేవి భూదేవి నీలాదేవులతో కూడివున్నవాడు, గోవిందుడు, ఆశ్రితుల పాపములను పారించువాడు, త్రివిధతాపములను పోగొట్టువాడు, భక్తులకు వరములు ఇచ్చువాడు, సదా చిరునవ్వు లొలుకు ముఖముగలవాడు సర్వవ్యాపకుడు అగు ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి నమస్కరించుచున్నాను." పుణ్యభూమియగు భరత ఖండంబునందు గల హిందువుల దివ్యస్థలములలో "ద్వారకాతిరుమల క్షేత్రము" పురాతనమై, పురాణ ప్రసిద్ధమై వెలసియున్నది. ఇయ్యది స్వయం వ్యక్త స్థలము. ఈ క్షేత్రము పూర్వము వేంగిరాజులచే పరిపాలించబడిన ఆంధ్రదేశములోని పవిత్ర గౌతమీ- కృష్ణవేణి పుణ్యనదుల మధ్య భాగమున శేషాకారము కలిగిన, రమణీయమైన కొండపై నున్నది. నిత్యము వేలకొలది యాత్రీకుల నాకర్షించుచున్న ఈ పుణ్యక్షేత్రము శేషాకృతి గల పర్వతము ఆదిశేషుని అవతారమనియు, భక్త సులభుడగు శ్రీమహావిష్ణువు "శ్రీ వేంకటేశ్వరస్వామి" అను పేరుతో మానవులను తరింపజేయుటకై అర్చారూపమున ఈ కొండపై కృత యుగము నందావిర్భవించెననియు పురాణములు వక్కాణించుచున్నవి. కలియుగములో అవతరించిన పుణ్య స్థలము 'పెద్ద తిరుపతి' యని ప్రసిద్ధి కెక్కుటచే ఈ క్షేత్రము "చిన్న తిరుపతి" యనియు, కలియుగములో ద్వారకుడను మహర్షి యిచ్చట తపస్సు చేయగా, ఆ తపస్సునకు మెచ్చి మహావిష్ణువు తన పాదములను ఆ ద్వారక మహర్షికిచ్చుటచే ఈ క్షేత్రమునకు "ద్వారకాతిరుముల" అనియు పేర్లు వచ్చినవి. ఇట్టి యీ పురాతన క్షేత్రము హిందూమత సంప్రదాయములకాదర్శమై, సేవించుకొనువారి నాపత్తుల నుండి కాపాడుచు, కోర్కెలను దీర్చు కల్పవృక్షమై వెలుగొందుచున్నది. ఈ స్వామి



వారికి తమ మ్రొక్కుబడులను చెల్లించి, కష్ట వరం వరలను దాటి సౌఖ్యముల నొందిన వారెందరో ప్రత్యక్షసాక్షులు గలరు. త్రేతాయుగములో ఈ క్షేత్రమును శ్రీరామచంద్రుని పితామహుడైన అజమహారాజు, తండ్రియైన దశరథమహారాజు, స్వయముగా శ్రీరామచంద్రుడు వారి కాలములందు సేవించుకొనిరని పురాణములు ఘోషించుచున్నవి. ఇచ్చట స్వయంవ్యక్తుడయిన శ్రీనివాసమూర్తి పాదములు వల్మీకములో నున్న ద్వారకునిచే పూజించబడుచుండుటచే ఈ క్షేత్రమున స్వామిని సేవించుకొను భక్తులకు పాదపూజ లభించుటకై సర్వాంగ సంపూర్ణమగు శిలావిగ్రహమును మహర్షులు శ్రీ వైఖానసాగమ శాస్త్రానుసారముగా స్వయం వ్యక్తమగు ధృవమూర్తికి వెనుకభాగమున ప్రతిష్ఠించిరి. ఇట్లు ఒకే విమాన శిఖరము నందు ఇద్దరు ధృవమూర్తులు ఉండుట ఈ క్షేత్రమునకు ప్రత్యేకత అయి ఉన్నది. అంతేగాక ఇచ్చట స్వామి వారు దక్షిణాభిముఖులై ఉండుట కూడా మరియొక విశేషమైయున్నది. తను మ్రొక్కుబడులను తీర్చుకొనుటకు పెద్ద తిరుపతి పోవాలని భక్తులు ఈ ద్వారకాతిరుమలలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించి, తమ మ్రొక్కుబడులను ఇచ్చటనే తీర్చుకొనుచుండుట కూడా సంప్రదాయ సిద్ధమైనది. ఇచ్చట ధృవమూర్తులు తిరు కళ్యాణ మహోత్సవములు ఏడాదికి రెండుసార్లు జరుపబడుచున్నవి. ఈ స్వామి వారి సన్నిధికి కుడివైపు అలివేలు మంగతాయారు, అండాళ్ అమ్మవార్ల ఆలయములు తూర్పు ముఖముగా విలసిల్లియున్నవి. ధ్వజస్తంభము వద్ద స్వామి వారికి ఎదురుగా "భక్తాంజనేయ-గరుడాళ్వారుల" సన్నిధి కలదు. ఈ ఆలయమునకు చుట్టూ పన్నిద్దరు అళ్వారులకు వేరు వేరుగా సన్నిధులున్నవి. మైలవరం జమీందారులు సూదానేని వంశీయులు వంశపారంపర్య ధర్మకర్తృత్వము వహిస్తూ ఈ దేవాలయ నిత్యోత్సవ, వారోత్సవ పక్షోత్సవ మాసోత్సవ, అయనోత్సవ కళ్యాణోత్సవ, పవిత్రోత్సవాది అనేక ఉత్సవ కార్యక్రమములు శ్రీ వైఖాన సాగమానుసారము జరిపించుచూ ఆలయ శోభను, సర్వతోముఖాభివృద్ధిగా పెంపొందింప చేయుచున్నారు. ప్రస్తుతము దేవాలయము అభివృద్ధి పూర్తిగా శ్రీ రాజా సూరానేని వెంకట సుధాకరరావు బహద్దూర్ జమీందార్ వారు ఫౌండర్ ఫ్యామిలీ మెంబరు, ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా వ్యవహరించుచూ అనేక సేవలు చేయుచూ వారి పాలనలో అనగా 1989 నుండి దినదినాభివృద్ధి చెంది సం? 100 కోట్ల రూపాయల ఆదాయముతో భక్తుల సౌకర్యమే ముఖ్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమములు, నిర్మాణ పనులు చేయుట జరుగుచున్నవి. రాష్ట్రములో ప్రముఖ దేవాలయముగా ప్రసిద్ధి చెందినది. ఉత్సవాలు జరిగేదిలా అక్టోబర్



2న గురువారం ఉదయం ఏడు గంటలకు నుంచి శ్రీవారిని పెండ్లి కుమారునిగా అమ్మవారిని పెళ్లి కుమార్తె చేయడంతో ఉత్సవాలకు శ్రీకారం పడతారు. రాత్రి 7 గంటల నుంచి గజవాహనం శ్రీవారి తీరు వీధి సేవ . 3న శుక్రవారం రాత్రి 7 గంటల నుంచి అంకురార్పణ, రిత్విగ్వరణ, అనంతరం బ్రహ్మోత్సవాలు దీక్షను లక్షలకు సర్వాది దేవతలను ఆహ్వానించే క్రమంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. రాత్రి 8 గంటల నుంచి హంసవాహనం పై శ్రీ వారు తిరువిధి సేవ. 4న శనివారం ఉదయం 7:00 లో నుంచి సూర్యప్రభ వాహనంపై రాత్రి ఏడు గంటల నుంచి చంద్రప్రభ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం. 5న ఆదివారం ఉదయం 7 గంటల నుంచి హనుమాన్ వాహనంపై శ్రీవారి తిరువీధి సేవ అ బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన ఎదుర్కోలు ఉత్సవం రాత్రి 7 గంటలకు జరుగుతుంది రాత్రి 8:30 గంటల నుంచి వెండి శేషవాహనంపై శ్రీవారి తిరువీధి సేవ. 6న సోమవారం రాత్రి 9 గంటల నుంచి శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో వెండి గరుడవాహనంపై గ్రామోత్సవం అదే రోజు రాత్రి 7 గంటల నుంచి సింహ వాహనంపై క్షేత్ర వీధి ఊరేగుతారు. 7 న మంగళవారం రాత్రి 7 గంటల నుంచి శ్రీ స్వామివారి రథోత్సవం క్షేత్ర పురవీధుల్లో నేత్రపర్వంగా జరుగనుంది. 8న బుధవారం ఉదయం 10:30 గంటల నుంచి చక్ర వారి అపభృదోత్సవము.ఉత్సవం మధ్యాహ్నం 3 గంటల నుంచి వేద సదస్సు. రాత్రి 7 గంటల నుంచి పూర్ణాహుతి మౌన బల్లి ద్వజావరోహణ.రాత్రి 8 గంటల నుంచి అశ్వ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం.. 9న గురువారం ఉదయం 9గంటలకు నుంచి చూర్ణోత్సవం వసంతోత్సవ వేడుకలు జరుగుతాయి. అలాగే రాత్రి 7 గంటల నుంచి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు శ్రీ పుష్పయాగం పవళింపుసేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. అక్టోబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు శ్రీ స్వామివారి ఆశ్వీజ మాస తిరు కళ్యాణ మహోత్సవములు నిర్వహించు కారణంగా శ్రీ స్వామివారి నిత్యార్జిత కళ్యాణములు మరియు ఆర్జిత సేవలు జరుపబడవు కావున భక్తులు గమనించగలరు. భక్తులు తరలిరావాలి శ్రీవారి బ్రహ్మోత్సవాలు భారీ ఏర్పాట్లు చేస్తున్నాం .ఉత్సవాల్లో పాల్గొనే సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తాం. 8 రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలను వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని శ్రీవారి దేవస్థానం ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి తెలిపారు. ముఖ్య గమనిక 2 నుంచి 9 వరకు ఆలయంలో నిత్యార్జిత కళ్యాణాలు, ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నాం. భక్తులు గమనించగలరు.

# సుజాతనగర్ శివాలయం ఆలయం వద్ద అధ్వానంగా బతుకమ్మ ఘాట్

- **పారే నీళ్లతోటి పాకురుతో కాలు పెడితే జారిపడే పరిస్థితి**
- **మహిళలు బతుకమ్మలతో ఆటపాటలు ఎలా ఆడుకుంటారు**

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్: 28**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం శివాలయం ప్రక్కనే కొత్తగా నిర్మిస్తున్న గంగాలమ్మ దేవాలయం ముందర ఎంతో ఖర్చుతో వెచ్చించి ఏర్పాటుచేసిన బతుకమ్మ ఘాట్ ఆడబిడ్డలు మహిళల కోసం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాటు పారే నీళ్లతోటి పొలాల నుండి అలాగే పై ఎత్తు నుండి నీరు క్రిందకు ప్రవహిస్తూ ఆ బ్రతుకమ్మ ఘాటు మీద పారుతూ మొత్తంగా పాకురుతో కాలు పెడితే జారిపడే విధంగా అధ్వానంగా ఉన్న పరిస్థితి ఆడబిడ్డలు ఆటపాటలతో చివరి రోజు ఆ బ్రతుకమ్మ ఘాటు వద్దకు చేరి అంగరంగ వైభవంగా ఆ అమ్మను గంగమ్మ ఒడికి చేర్చుట కొరకు ఆటపాటలతోటి భక్తిశ్రద్ధలతో చేసుకుంటారు ప్రజలు ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ పచ్చదనంతో జీవించే చల్లదనాన్ని ప్రసాదించే పండుగ తొలిరోజు బతుకమ్మ నృత్యంతో అంబరం తాకేలా బతుకమ్మ వేడుకలను ప్రారంభించుకొని ప్రకృతితో మమేకమై ఆడుతూ పాడటమే బతుకమ్మ ప్రకృతిని పూలతో పూజించడమే బతుకమ్మ పండుగ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి యంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ పండుగ దుర్గాష్టమి నాడు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది ప్రకృతిలో



సూర్యచంద్రులను కొలిచిన విధంగానే వివిధ రకాల పుష్పాలను కొలిచే పండుగ ఇది ఇంత ఘనమైన పండుగను ఆడబిడ్డలు జరుపుకుంటూ చివరి రోజున బతుకమ్మలతో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ ఘాటు వద్దకు వస్తే ఆడపిల్లలు చిన్నపిల్లలు మహిళలు బతుకమ్మ ఎలా ఆడాలి ఇలా పాకురుతో అధ్వానంగా బతుకమ్మ ఘాటు ఉండటం వల్ల ఎవరు పట్టించుకోరా అని ప్రజలు అడుగుతున్న పరిస్థితి అధికారులు ఈ మాత్రం కూడా ఆడబిడ్డల కోసం సూచి శుభ్రతను పాటించరా అనుకుంటున్నారు ఏది ఏమైతేనేమి కనీసం అధికారులు ప్రజాప్రతినిధులు మన ఆడబిడ్డల కోసం చొరవ తీసుకొని ఆ ప్రాంతాన్ని మొత్తం పరిశుభ్రంగా ఉంచి చక్కగా లైట్లు ట్యూబ్ లైట్లు కాంతులతో బతుకమ్మకు చల్లని వెన్నెల మాదిరి స్వాగతం పలుకుతారని ఆడ బిడ్డలు కోసం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తారని ప్రజానీకం కోరుతున్నారు

# కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధానంలో చండీయాగం

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 సూర్యాపేట జిల్లా**



హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి శరన్నవరాత్రుల్లో భాగంగా సీతారాం నగర్ 25 వార్డులో కొలువై ఉన్న కనకదుర్గమ్మ సన్నిధానంలో ఈరోజు కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా చండీయాగం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహా చండీయాగం లో 25 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సులువ నాగ లక్ష్మి చంద్రశేఖర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దగ్గర రోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా పూజా కార్యక్రమాలతో పాటు, మహిళలకు, చిన్నపిల్లలకు ఆటల పోటీలు, విస్ కాంపిటీషన్ వంటి కార్యక్రమాలను నిర్వహించుచున్నామని,ఈ సంవత్సరం వర్షాలు పడటం వలన ప్రజలంతా సుఖశాంతులతో ఉన్నారు అని, రాబోయే రోజుల్లో కుడా మనందరికీ మీద ఇదే విధంగా అమ్మ దయ ఉండాలని అని, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి లక్ష్మి సతీష్, గడ్డం పవన్ లావణ్య, ఎల్లావుల యమునా శ్రీ సోమరాజు, సంపంగి కొండల్ సుమలత, కోడి పుష్ప వీరయ్య దంపతులు యజ్ఞంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహ దాత లు ఐన సులు వ నాగ లక్ష్మి చంద్ర శేఖర్ దంపతులను శాలువా తో కమిటి సభ్యులు ఘనంగా సన్మానం చెయ్యడం జరిగింది. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంపంగి రాము, కీత వసంతరావు, సంపంగి సత్యమ్మ, సంపంగి రేణుక, సంపంగి శిరీష, తోటకూర సుజాత, సంపంగి లక్ష్మి, మహేశ్వరి సంపంగి సుమలత, మహేశ్వరి, బుడిగ గౌతమి, పద్మ, నాయని లాలమ్మ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో వాసవి మాత

**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 28:**



ఒంటిమిట్ట అమ్మవారి శాలలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఏడవ రోజు ఆదివారం శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. దసరా శరన్నవరాత్రి వేడుకలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి మనోహర్ బాబు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి టెంకాయ కర్పూరం సమర్పించిప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రాత్రి 9 గంటలకు మంత్రపుష్పం దశరథులతో మంగళహారతి తీర్థప్రసాదాల వినియోగం జరిగింది

# కొప్పుల ఈశ్వరయ్య పరామర్శించిన రెడ్డయ్య యాదవ్, ఆరిఫ్

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28**



గత మూడు రోజుల క్రితం గువ్వల చెరువు ఘాట్ యాక్సిడెంట్ లో మృతి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త కొప్పుల లక్ష్మయ్య కుటుంబ సభ్యులను, ఆయనతో పాటు ప్రమాదంలో లో స్వల్ప గాయాలతో ప్రాణాలు దక్కించుకున్న కొప్పుల ఈశ్వరయ్య ను ఈ రోజు వారి స్వగృహాలకు వెళ్ళి పరామర్శించిన లిఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డయ్య యాదవ్, లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం మన మైనార్టీ నాయకుడు ఆరిఫ్ ఈశ్వరయ్య ఆరోగ్యం ఎలా ఉంది అని తెలుసుకుని విశ్రాంతి తీసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో అడవి అభివృద్ధి చైర్మన్ పెద్ద రెడ్డయ్య యాదవ్ తో పాటు లక్కిరెడ్డిపల్లి టీడీపీ మైనార్టీ నాయకులు ఆరిఫ్ సర్పంచ్ లక్ష్మీనారాయణ, దప్పేపల్లి గ్రామ టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గురజాల లోని ఏపీ మోడల్ స్కూల్ నందు వృత్తిపరమైన కోర్సు ప్రారంభం

**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, గురజాల, సెప్టెంబర్ 28**




పల్నాడు జిల్లా గురజాల మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఆటోమోటివ్ (ఆటో మొబైల్ ఇంజనీరింగ్) వృత్తి పరమైన శిక్షణ కోర్సు ప్రిన్సిపాల్ వి.ఉషశ్రీ మేడమ్ ఆదేశాలతో ఓకేషనల్ ట్రైనర్ కొరటా భాస్కర్ రాజు ఆటోమోటివ్ ఇంజనీరింగ్ ను ప్రారంభించారు. దసరా పండుగను పురస్కారంచకొని 10 రోజులు పాఠశాలకు సెలవులు ఉన్నందున విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు పది రోజుల పాటు జరుగుతున్నందున శిక్షణ తీసుకున్న విద్యార్థులకు తద్వారా స్వయం ఉపాధి దొరుకుతుందని, ఉపాధి అవకాశాలు కూడా దొరుకుతాయని తెలియజేశారు. అలాగే విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ కింద సర్టిఫికెట్స్ అందుతాయన్నారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించుకోవడానికి అనుమతి ఇచ్చి సహకరించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి ఉష శ్రీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొట్టె వారి ఇంటిలో షిర్డీ సాయిబాబా 190 వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28**



రాయచోటి పట్టణం మాసాపేట లో కొట్టె పవన్ కుమార్ కుటుంబం వారి స్వగృహంలో శ్రీ షిర్డీ సాయిబాబా 190వ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన పూజ కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి కేక్ కట్ చేసి భక్తులకు పంచిపెట్టారు, ఈసందర్భంగా ప్రసాద్ బాబు ని కొట్టె రాఘవ కుటుంబం ఘజమాల వేసి శాలువా కప్పి సత్కరించారు

# వివాహ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి..

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28**



రాయచోటిమండలం శిబ్యాల గ్రామం మల్లయకుంటపల్లి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు సెట్టిపల్లి జనార్ధన్ రెడ్డి లక్ష్మీదేవి కుమార్తె వివాహ రిసెప్షన్ ఆదివారం రాయచోటి కె టి సి కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంఎల్ఏ గడికోట మోహన్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు .మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, ఏపిఐఐసి మాజీడైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి శివశంకర్ ,వడ్డీ వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు

- ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.28) జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణ 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలు 6వ రోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యువ నాయకులు ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ 10వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్



ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ,23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్,ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కుల మతాలకు దుర్గ మాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.భారతదేశంలో లౌకికతత్వానికి భిన్నత్వంలో ఏకత్వంలో సాంప్రదాయ పరిస్థితులను అనుసరించి భువనగిరిలో కూడా దుర్గామాత వద్ద కులాలకు మతాలకు అతీతంగా మైనార్టీ సోదరులు పూజలు నిర్వహించి,అన్న ప్రసాద దాతగా నిలవడమే చారిత్రాత్మక విషయం అని ప్రజలందరూ కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శీలం క్రాంతి రెడ్డి,బింగి నరేష్,చిన్న సందీప్,రాజా మల్ల, భరత్, వంశీ, శ్రీకాంత్, శివ, తిలక్, సాయి, అఖిల్, బిట్టు, మాటూరి, బాలేశ్వర్, అమానత్, ఇమ్రాన్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.28) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బొక్కొనిగూడ గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.మహిళలు,యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,బతుకమ్మలన్నింటినీ ఒకచోటికి చేర్చారు.ఈ సందర్భంగా పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు.

# దుర్గామాతని దర్శించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.28) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవములలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ నిర్వాహకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో దసరా పండుగను జరుపుకోవాలి..

- దుర్గ మాత నిమజ్జనోత్సవంలో డీజెలకు అనుమతి లేదు..
- చిగురుమామిడి ఎస్సై రేణికుంట సాయికృష్ణ...

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28.**

బతుకమ్మ,దసరా పండుగను మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్ఐ రేణికుంట సాయికృష్ణ విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఎస్సై సాయి కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 17గ్రామాల ప్రజలకు బతుకమ్మ,దసరా శు



భాకాంక్షలు తెలిపారు.బతుకమ్మను చెరువుల్లో నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.దసరా పండుగను అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఐక్యమత్యంతో జరుపుకోవాలని,మద్యం సేవించి గొడవలకు కారణమైతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తారని,మద్యం సేవించి వేడుకల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దుర్గామాత నిమజ్జోత్సవ కార్యక్రమంలో డీజెలకు ఎలాంటి అనుమతి లేదని,యువత దుర్గ మాతను నిమజ్జనం చేసే సమయంలో తగు జాగ్రత్త తీసుకోవాలని కోరారు.పండుగ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారు మండల ప్రజలను కోరారు.నిబంధనలను ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కేసులు తప్పవని చెప్పారు.

# కుషాయిగూడ రోడ్డులో డ్రైనేజ్ సమస్యపై కార్పొరేటర్ చర్య

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.28) జనసముద్రం న్యూస్**



చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ రోడ్ నెంబర్ – 2లో స్థానికులకు ఇబ్బందులు కలిగించిన డ్రైనేజ్ సమస్యకు స్పందిస్తూ ఆదివారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తక్షణ చర్యలు చేపట్టారు.స్థానిక నివాసి చిత్తుల అవినాష్ గౌడ్ ఫిర్యాదు మేరకు,ఆ ప్రాంతంలోని డ్రైనేజ్ పైప్‌లైన్ పగిలిపోవడంతో రోడ్డుమీద మురుగునీరు చేరి వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిసింది.రోడ్డు దారిలో దుర్వాసనతో పాటు నీటిలో జారిపడే ప్రమాదం కూడా పెరిగింది.ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ స్వయంగా సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.వెంటనే అధికారులను ఆదేశించి తాత్కాలికంగా పైప్‌లైన్ సమస్యను సరిచేయించి నీటి ప్రవాహాన్ని అడ్డుకునేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు మాకూ ఇబ్బందులే. తాత్కాలికంగా సమస్యను తగ్గించాం.చాలా త్వరలో శాశ్వత పరిష్కారం కోసం పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు.ప్రాంత ప్రజలు కార్పొరేటర్ తక్షణ స్పందనను ప్రశంసిస్తూ,డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

# పూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం అపూర్వం......

- పాత జ్ఞాపకాలను మరల నెమరువేసుకొన్న పూర్వపు విద్యార్థులు....
- ఉపాద్యాయులుకు ఘన సన్మానం చేసిన విద్యార్థులు.
- గురువులకు పూర్వ విద్యార్థులును పాదాబి వందనం.
- ఓ పండుగ వాతావరణం లా 2020-05బాచ్ సమ్మేళనం.

**కుందుర్పి, సెప్టెంబర్ 28, జనసముద్రం న్యూస్**

పూర్వ విద్యార్థుల సమ్మేళనం కలయిక అపూర్వం అద్వితీయం అని ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులు పేర్కొన్నారు.ఆదివారం మండల పరిధిలోని బెస్తర పల్లి గ్రామంలో జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల లో2020-2905 బాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం చేపట్టారు. తొలత ఆనాటి ఉపాధ్యాయులుచే గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర నినాదంతో జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం సరస్వతి దేవి చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు చేసినారు. అంతక ముందు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులుకు డ్రమ్,డప్పు మెదుతో ఘన స్వాగతం పలికారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఒక పండుగ వాతావరణం నెలాకొంది. పాఠశాలలో ఆనాడు అము వ్యహరించిన చిలిపి చేష్టలును స్మరించుకొని అందురు నవ్విన, సంతోషం అవదులు లేవు. పాఠశాల విడి రెండు దశాబ్దాల అనంతరం ఒకే వేదిక పైన తాము మా ఉపాధ్యాయులు కలసడం చాల గర్వంగా ఉందన్నారు. ఒకరు నొకరు ఎక్కడ వున్నారు ,ఎలా వున్నారు, వారి యెగ క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులుకు సమ్మేళనం నిర్వహించిన విద్యార్థులు పూల మాలలు వేసి ఘన సన్మానం చేసినారు. తమకు విద్యార్థి దశలో విద్య బోధన చేసిన ఉపాధ్యాయుడులుకు పాదాభివందనంను పూర్వ విద్యార్థులు చేశారు. ఈ సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. అలనాటి పాత జ్ఞాపకాలులను తిరిగి నేధు విద్యార్థులు ఉపాధ్యాయులు ఇరువురు నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యర్థినీ, విద్యార్థులు, ఆ గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం.కానీ వీరి బాచ్ పూర్వ విద్యార్థుల ఐకైయతచే సమాజ సేవ కార్యక్రమాలుచే ఇతరులుకు అనాదులు, నిస్సహాయులుకు సహయం చేసేలా శ్రీ కారం చూట్టాల్సి వుంది. అపుడే ఇలాంటి కార్యక్రమాలుకు సార్ధకత లభిస్తుంది

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.28) జనసముద్రం న్యూస్**



తుర్కపల్లి మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన లక్ష్మి నరసింహ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.వారితోపాటు పరమేష్ యాదవ్,గోవింద చారి,నల్ల శ్రీకాంత్,పాండు,తాటికొండ నరసింహులు,పిడిశెట్టి భాస్కర్,రామ్ రెడ్డి,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకిని కొందరి వాడుకాదు... అందరివాడు వాల్మీకి.

- ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ
- ప్రపంచానికి స్ఫూర్తి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు వాల్మీకి.
- ముఖ్య అధితిగా హాజరైన అనంతపురం మాజీ ,ఎంపీ, తలారి ,రంగయ్య .
- ఆత్మీయ స్వాగతం పలికిన వై,యన్,యచ్, కోట కర్నాటక గ్రామస్తులు .

**కుందుర్పి, సెప్టెంబర్ 28 జనసముద్రం న్యూస్**



వాల్మీకిని సమాజంలో కొందరివాడు కాదని అందరివాడు అని,ఆయనను ప్రతి ఒక్కరు గౌరవించి ఆయనను అందరివాడుగా ఆదరించాలని , అనంతపురం మాజీ వైసీపీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి, రంగయ్య అన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని పావగడ తాలూకాలోని వై,యన్,యచ్, కోట ఆంధ్ర సరిహద్దు ప్రాంతం గ్రామంలో ఆదివారం నూతన వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన వాల్మీకి సోదరులు నడుమ అత్యంత ఘనంగా చేపట్టారు. తొలత వాల్మీకి విగ్రహానికి పూలమాల వైసిపి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి తాను రచించిన 24 వేల రచనలతో రామాయణం సుందర కావ్యం రచించారన్నారు. తద్వారా సమాజంలో కుటుంబం సంబంధాలు ఎలా ఉండాలి , కుటుంబ సభ్యులు ఎలా వ్యవహరించాలని, మీకు హితబోధ చేసిన మహోన్నత గొప్ప కవి అన్నారు. ఆయన నేడు సమాజ విశ్వానికి స్ఫూర్తిదాయకంగా, ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన అడుగుజాడల్లో ఆయన ఆశయాలు అనుగుణంగా మందుకు నడవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వాల్మీకి సోదరులు మీ పిల్లలను తప్పకుండా విద్యాభ్యాసం చేయించాలని సూచించారు. విద్యాభ్యాసంతోనే వాల్మీకులకు రాజ్యాధికారం దక్కించుకోవడానికి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఆ గ్రామస్థుల ఆహ్వానం మేరకు వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసారు. ఆ గ్రామానికి చేరుకున్న మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వై,యస్,ఆర్,సి,పి, సమన్వయకర్త, తలారి, రంగయ్య కి ఆత్మీయ ఘనస్వాగతం పలికినారు. అనంతరం ఆయనకు కర్నాటక వాల్మీకి కులస్తులు పూల మాలలు వేసి దుశాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహం వద్దకు చేరుకుని మహర్షి విగ్రహాన్ని ఆయన చేతులు మిదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు,ఆంధ్ర సరిహద్దు ప్రాంతం వాల్మీకి సొదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తులకు మహా చండీదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు.

- కుందుర్పిలో కొనసాగుతున్న దసరా శవరన్నవరాత్రులు.
- అమ్మవారికి విశేష చేపట్టిన భక్తాధులు.

**జనసముద్రంన్యూస్, కుందుర్పి, సెప్టెంబర్ 28,**

మండల కేంద్రమైన కుందుర్పిలో కుందుర్పమ్మ, కనకదుర్గ, కన్యకా పరమేశ్వరి, కోదండ రామస్వామి దేవాలయంలో కొలువు దీరిన అమ్మవారు దేవీ మార్తులును నవరాత్రులలో భాగంగా 7వ, దినం భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి ఆలయంలో అర్చకుడు మహేష్ ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలత అమ్మవారుకు వివిధ రకాలు పూలమాలలుతో సుందరంగా అలంకరించారు. అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారికి భక్తాధులును భక్తిశ్రద్ధలతో నియమనిష్టితో పూజలు నిర్వహించి, తమను చల్లగా దీవించాలని అమ్మ అనుగ్రహం పొందారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

